

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 27 మే 2023 పేజీలు : 04




ఉపాధి హామి పనులు చేస్తున్న అమరాపురం ఏంపీపీ

# జాతీయ ఉపాధి హామిలో నిత్య కూలీగా అమరాపురం ఎంపీపీ

## - జగన్ అసీస్సులతో నాకు ఏంపీపీ పదవి

**అమరాపురం,మే 26,(ప్రభాతవార్త):** సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండల ప్రధమ పౌరుడు ఎంపీపీ జాతీయ ఉపాధి హామి పథకంలో నిత్యం కూలిగా పనులు చేస్తు అనంతరం యేతావిధిగా మండల పరిషత్ కార్యలయంనకు విచ్చేసి అధికారులతో కలసి ప్రభుత్వ కార్యకలాపలలో పాల్గోని,స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిదులతో కలసి ప్రజల సమస్యల సరిష్కారానికి చోరవ తీసుకోంటున్నారు. ప్రస్తుతం వార్డు మెంబర్,సర్పంచ్ స్థాయిలో ఉంటేనే దర్జాగా తెల్ల చోక్క,ప్యాంట్ వేసుకొని మోటర్ బైక్,కార్లలో తిరిగే ఈ కాలంలో ఏంపీపీగా ఉండి ఉపాధి హామి పనులలో పాల్గోనడం పట్ల అమరాపురం ఏంపీపీ కింకెర ఈరన్న శైలి విభిన్నంగా ఉంది.ఉపాధి హామి పనుల్లో ఏంపీపీ కూలిగా వెల్తున్నారన్న సమాచారం తెలుకొన్న ప్రభాత వార్త కింకెర గ్రామంలో ఉపాధి హామి పనులు జరుగుతున్న పోలంను సందర్శించగా ఉపాధి హామి కూలిగా పనులు చేస్తున్న ఏంపీపీ ద్వారా పలు వివరాలను సేకరించింది.ఏంపీపీ ఈరన్న మాట్లాడుతూ మాది చాలా నిరు పేద కుటంబం,కుటుంబ పోషన సాగేందుకు వైస్ రాజశేకర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశ పెట్టిన ఉపాధిహామి పథకం ద్వారా అమ్మ,నాన్న పనులు ముగ్గురు కుమారులను చదవించారని ఇది మాకుటుంబానికి ఓ వరంగా మారిందన్నారు.నేను ఎంఎ బిఈడి,రెండో తమ్ముడు బికాం,బిఈడి, మూడో తమ్ముడు బిఎస్సీ,బిఈడి చదువు పూర్తి చేయడానికి వైస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ఫీజ్ రియంబర్సిమెంట్ ఏంతో ఉపయోగపడింద న్నారు.2009 నుంచి సేలవుల సమయంలో ఉపాధి పనులకు పోతు చదువు పూర్తి చేసుకోన్న తర్వత కుటుంబ పోషన కష్టతరంగా మారిన తరుణంలో 2016 నుంచి 2020 వరకు పూర్తిగా ఉపాధి పనులు చేసుకుంటూ జీవనం సాగించాన న్నారు.ఉన్నత చదివి వైయస్సార్ అభిమానిగా ఉన్నతనకు జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత స్థానికంగా ఎంపీటీసీ ఉన్నికల్లో పోటి చేయడానికి అవకాశం వచ్చిందని మాఎమ్మెల్యే డాక్టర్ తిప్పే స్వామి సహాకారం,స్థానిక నాయకులు,ప్రజలు సహాకారంలో ఎంపీటీసీగా 612 ఓట్ల మోజార్టితో గెలుపొందాను.ఈలాంటిసమయంలో ముఖ్యమంత్రి జగన్ వెనుకబడినవర్గాలకు రిజర్వేషన్ ప్రకారం ఏంపీపీగాసేవచేయడానికి నిరుపేద కూలి అయిన నాకు అవకాశంకల్పించిన జగన్‌కు రుణ పడి ఉంటానన్నారు.ప్రస్తుతంకూడా ఉపాధి హామి పనులలో కూలిగా పాల్గోంటు తన కుటుంబాన్ని పోసించుకుంటున్నానని ఆయన తెలిపారు.



ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్న దృశ్యం (ఫైల్ పోటో)

# ఎంపి నిధుల పనులను వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి
- నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపండి
- యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టండి
- అనంతపురం ఎంపి తలారి రంగయ్య, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎంపిలు

**అనంతపురం కలెక్టరేట్, మే 26 ప్రభాతవార్త** ఎంపి నిధుల పనులు వెంటనే పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అనంతపురం ఎంపి తలారి రంగయ్య, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ ఎంపి ల్యాండ్స్ పనులపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతపురం జిల్లాకలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గంలో 14.49 కోట్లవిలువతో మంజూరైన 121 పనులకు గాను 48 పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. 58పనులు పురోగతిలో వున్నాయని మిగిలిన 15పనులు ఇంకా మొదలు కాలేదన్నారు. అందరు ఏజెన్సీలు ప్రగతిలో వున్న పనులను వెంటనే పూర్తి చేయాలని, మొదలు కాని పనులను వెంటనే మొదలు పెట్టాలన్నారు. హిందూపురం పార్లమెంటరీ నిధులకు సంబంధించి కూడా 4.55 కోట్లు మంజూరై 88 పనులకు గాను 48 పనులు మాత్రమే పూర్తయ్యాయని, 23 పనులు పురోగతి లో వున్నాయని ఇంకా మొదలుకాని 9 పనులను వెంటనే పూర్తి చేయా లని ఆదేశించారు. ఎంపి నిధులపై ప్రతి 15 రోజులకు సమీక్ష చేసేందుకు వివరాలు ఇవ్వాలని సిపిఒను ఆదేశించారు. సోమవారం నాటికి సంబంధిత ఏజెన్సీలు ఎస్టిమేట్లను పంపాలన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

పంచాయతీరాజ్‌కు సంబంధించి డిఇలు తమ ఇఇలతో సమావేశాన్ని నిర్వహించి శనివారం సాయంత్రం నాటికి వివరాలు అందించాలన్నారు.

**నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపండి : అనంతపురం ఎంపి తలారి రంగయ్య**

అనంతపురం ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ ఇది వరకే ప్రతిపాదించిన స్మశాన మరియు భవన నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు సంబంధించి నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. వర్షాకాలం వస్తున్నందున వెంటనే ఆ పనులన్నీ పూర్తి చేయాలని ఏజెన్సీలను కోరారు. ప్రత్యేకించి స్మశానవాటిల్లో ప్రహారీగోడలు, గేట్లు, ఆర్చి నిర్మాణం పనులు మాత్రమే చేపట్టాలన్నారు. అలాగే కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

**యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టండి : హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్**

హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ ఎంపి నిధుల కింద చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఏజెన్సీలను కోరారు. ఈ సమావేశంలో అందరూ ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీలు ఎస్ఇపిఆర్, ఎస్ఇఆర్‌డబ్ల్యుఎస్, ఎస్ఇఏపిఎస్‌పిడిసిఎల్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు, గుంతకల్లు, రాయదుర్గం మున్సిపల్ కమీషనర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

# భూ హక్కు పత్రాలు మంజూరు

- 40 శాతం సబ్సిడీతో వేరుశనగ పంపిణీ
- 43 గ్రామాలకు సంబంధించి జిల్లాకు అందిన 37,982 భూహక్కు పత్రాలు
- 43 గ్రామాల్లో సర్వే రాళ్లను నాటడం పూర్తి చేశాం
- ఈ నెల 30వతేదీన రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా సొమ్ము జమ
- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

**అనంతపురం కలెక్టరేట్, మే 26 ప్రభాతవార్త** వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష రీసర్వే పథకం కింద జిల్లాకు 37,982 భూహక్కుపత్రాలు అందాయని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రీ సర్వే, అగ్రికల్చర్, సివిల్, సప్లైస్ అంశాలపై జాయింట్ కలెక్టర్ ప్రతికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కింద కళ్యాణదుర్గం డివిజన్‌లో మొదటి దశలో వంద శాతం రీ సర్వేను పూర్తి చేయడం జరిగిందన్నారు. 43 గ్రామాల్లో సర్వేరాళ్లను కూడా పాతడం జరిగిందన్నారు. 437 గ్రామాల్లో 9068.34 చదరపు కిలోమీటర్ల డ్రోన్‌పై పూర్తి చేశామనా న్నరు. వెబ్‌ల్యాండ్-1 నుండి వెల్‌ల్యాండ్-2 కొత్త పోర్టల్ మాడ్యుల్ వచ్చిందని కరెక్షన్ ప్రక్రియ ప్రారంభమైందని అందులో రీ సర్వేకు సంబంధించి గాని మ్యూటేషన్స్, రిజిస్ట్రేషన్స్ సంబంధించిగాని చేపట్టవచ్చున్నారు. రెండవ దశలో అనంతపురం, గంతకల్లు డివిజన్లలో రీ సర్వే ప్రారంభించి ఆ డివిజన్లలో 12 మండలాల్లో డ్రోన్‌పై పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆ డివిజన్లలో మొత్తం 65 గ్రామాల్లో 18 గ్రామాలు రెండవ దశలో, 47 గ్రామాలు మూడవ దశలో రీ సర్వే ప్రారంభించామన్నారు. ప్రతి మండలానికి రీ సర్వే కోసం డిటిలను నియమించామన్నారు. ఇందుకోసం తగినంత విలేజ్ సర్వేయర్లు, విలేజ్ రెవెన్యూ అధికారులను నియమించామన్నారు. జూన్ 1 నుండి బియ్యం కార్డుదారులకు ఒకటి నుండి మూడు కిలోల వరకు ఉచితంగా రాగులు పంపిణీ చేయడానికి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చాయన్నారు. తొలుత మున్సిపాలిటీల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో ప్రారంభించి అనంతరం రెవెన్యూ గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 57,892 మంది దాదాపు 70 శాతం బియ్యం కార్డుదారులకు పంపిణీ చేస్తామన్నారు. మిగిలిన 22 శాతం కార్డుదారులకు తరువాత పంపిణీ చేస్తామన్నారు. 30న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో మొదటి విడత సొమ్మును జమ చేస్తుందన్నారు. 253 రైతు భరోసా కేంద్రాల్లో కె-6, 1812 కదిరి లేపాక్షి రకాలకు సంబంధించి 16,910క్వింటాళ్ల వేరుశనగ విత్తనాన్ని పంపిణీకి సిద్ధంగా వుంచామన్నారు. మిగిలిన 1504 ఆర్‌బికెల్లో మూడు రోజుల తరువాత పంపిణీ ప్రారంభం కోసం విత్తనాన్ని సిద్ధంగా వుంచుతామన్నారు. విత్తన సేకరణకు సంబంధించి తొలుత 6 విత్తన సేకరణ యూనిట్లను ప్రారంభించామని అనంతరం ఇందు కోసం మరో మూడు యూనిట్లను కూడా ప్రారంభించి రాత్రి సమయాల్లో కూడా రెండు షిఫ్టుల్లో విత్తనాన్ని సేకరించి శుద్ధి చేసే ప్రక్రియను చేపడుతున్నామన్నారు. ఈ నెల 29న కళ్యాణదుర్గం డివిజన్ పాలవాయి గ్రామంలో మంత్రి చేతుల మీదుగా విత్తన పంపిణీ చేపడతామన్నారు. వేరుశనగ విత్తనం క్వింటాలు 40 శాతం సబ్సిడీతో అనగా 3720 రాయితీతో అందిస్తున్నామన్నారు. క్వింటాలు 9300 కాగా అందులో సబ్సిడీ పోను రైతుకు క్వింటాలుకు 5580 రూపాయలు చెల్లించాలన్నారు. జిల్లాలో వరిపంట పండించే కణేకల్, డి.హీరేహాల్, బొమ్మనహాల్, శింగనమల, గార్లదిన్నె, బికెఎస్ మండలాల్లో 50శాతం రాయితీతో పచ్చిరొట్టె ఎరువుల కోసం పిల్లి పెసర, జనుము విత్తనాలను రైతులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కిషోర్‌బాబు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో రూరల్ ఎమ్మెల్యే నాగేంద్రకు చోటు

## - బెంగళూరులో నేడు జరిగే కేబినేట్ విస్తరణలో మంత్రిగా ప్రమాణ స్వీకారం
## - కార్యక్రమానికి బళ్లారి నుంచి తరలివెళ్లిన అభిమానులు



రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర

**బళ్లారి, మే26, ప్రభాతవార్త ;** ఢిల్లీలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ కసరత్తు ఎట్టకేలకు పూర్తి అయ్యింది. శనివారంనాడు బెంగళూరులో జరిగే నూతన మంత్రివర్గ విస్తరణలో 24 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో సీనియర్‌లను పక్కనపెట్టి యువకులకు ప్రాధాన్యమిస్తూ ఆయా సముదాయాలవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధు సామాజిక న్యాయం కల్పిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ నేతలు అనేక మళ్లగుళ్లాలు పడి నూతన మంత్రుల జాబితాను సిద్ధంచేశారు. ఈ నేపథ్యంలో బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్రకు మంత్రి భాగ్యం లభించింది. యువ నాయకుడిగా ఓటమి ఎరుగని ప్రజాప్రతినిధిగా రూరల్ క్షేత్రం ప్రజల అభిమానం చూరగొన్న నాగేంద్రకు సిద్ధరామయ్య సర్కారులో మంత్రి పదవి లభించడం పట్ల జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో, మద్దతుదారుల్లో హర్షాతిరేఖాలు వ్యక్తమయ్యాయి. మొదటిసారిగా కేబినేట్ మంత్రిగా శనివారంనాడు ఉదయం 11గంటలకు ఎమ్మెల్యే నాగేంద్ర ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బీజేపీ ఉన్నత నాయకుడు శ్రీరాములును జరిగిన ఎన్నికల్లో భారీ ఓట్ల ఆధిక్యతతో ఓడించిన ఘనత నాగేంద్రది. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన, బళ్లారి నగరం జన్మస్థానం కాగా, బీకామ్ విద్యాభ్యాసం చేశారు. 15-09-1971న ఆంజనేయులు, బి.లక్ష్మీదేవి దంపతులకు ద్వితీయ పుత్రుడిగా జన్మించిన నాగేంద్రకు సతీమణి మంజుశ్రీ, పిల్లలు విష్ణుతారక్, రాణక్‌రత్న, సోదరుడు బి.వెంకటేష్‌ప్రసాద్, ఇద్దరు సోదరిల కుటుంబం నేపథ్యం ఉంది. డిగ్రీ అనంతరం వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన ఆయన మాజీ మంత్రులు గాలి జనార్దన్‌రెడ్డి, బి.శ్రీరాములు ప్రాబల్యం ఉన్న సందర్భంలో వారి గ్రూపులో సభ్యుడిగా బీజేపీ పార్టీలో 2004లో చేరారు. మైనింగ్ కార్యకలాపాల్లో పాల్గొని గాలి జనార్దన్‌రెడ్డి టీంలో చేరి ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. అక్రమ ఇనుపఖనిజం రవాణా కేసులో గాలి జనార్దన్‌రెడ్డితో పాటు ఒకటిన్నర సంవత్సరం పాటు సీబీఐచే అరెస్టు అయ్యి జైలుకు వెళ్లారు. బెయిల్‌పై వచ్చిన ఆయన కొన్ని కేసుల విచారణ కోర్టులో ఎదుర్కొంటున్నారు. బళ్లారి రూరల్ క్షేత్రం నుంచి 2008లో పోటీ చేసేందుకు శ్రద్ధ చూపారు. అయితే ఆ క్షేత్రంలో అప్పట్లో శ్రీరాములు పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో గాలి జనార్దన్‌రెడ్డి సూచన మేరకు నాగేంద్ర కూడ్లిగిలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే అనంతరం జరిగిన రాజకీయ మార్పులు, అక్రమ మైనింగ్ ఆరోపణలు, జైలువాసంతో విసుగుచెంది రెడ్డి గ్రూపులో ఉన్న శ్రీరాములు స్థాపించిన బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లకుండా బీజేపీ వీడి ఇండిపెండెంట్‌గా 2013లో కూడ్లిగిలోనే పోటీ చేసి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 2013లో ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ సమక్షంలో హొస్పేటలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్‌లో చేరి బళ్లారి రూరల్ క్షేత్రం నుంచి పోటీ చేసి సన్నపక్కీరప్పపై గెలిచి మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బళ్లారి రూరల్ క్షేత్రానికి 2023లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉన్నత నాయకుడు, మాజీ మంత్రి బి.శ్రీరాములు బీజేపీ తరపున అభ్యర్థిగా పోటీ చేస్తారన్న సంగతి తెలిసినా ఏ మాత్రం జంకకుండా గుండె ధైర్యంతో గురువుగా భావించిన శ్రీరాములుపై ప్రత్యర్థిగా నిలబడి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికకావడం విశేషం. నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన బి.నాగేంద్రకు శ్రీరాములును బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకుడైన శ్రీరాములను ఓడించిన ఖ్యాతిని దక్కించుకున్న నాగేంద్రపట్ల రాష్ట్రకేపీసీసీ నాయకుడు డి.కె.శివకుమార్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనేక మార్లు బళ్లారి జిల్లా నుంచి వాల్మీకి సముదాయం నాయకుల నుంచి నాగేంద్రకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని విజ్ఞప్తులు వరదలా వెల్లువెత్తడంతో కాంగ్రెస్ హైకమాండ్ నేతలు ఎట్టకేలకు నూతన మంత్రివర్గంలో శ్రీరాములకు ప్రత్యామ్నాయ నాయకుడిగా ఎదిగి పార్టీని సంఘటిత పరచడంలో మరింత అనుకూలత కల్పించేందుకు వీలుగా ఇప్పుడు ఈ మంత్రి స్థానం కాంగ్రెస్ అధిష్టానం అప్పగించినట్లు తెలిసింది. కాగా, నాగేంద్ర శనివారంనాడు మంత్రి పదవి స్వీకరిస్తున్న సందర్భంలో బళ్లారి రూరల్ క్షేత్రం నుంచి, బళ్లారి నగరం నుంచి పొరుగున గల ఆలూరు, కర్నూలు, బళ్లారి జిల్లా నుంచి వేలాది మంది అభిమానులు, మద్దతుదారులు, బంధుమిత్రులు ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొనేందుకు బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు.









# పరిమిత వనరులతోనే చక్కగా పోలీస్ సిబ్బంది విధినిర్వహణ

## - పరేడ్ క్రమశిక్షణకు నిదర్శనం - ఎస్‌పి ఎస్.వి.మాధవ్ రెడ్డి



పరేడ్‌లో సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, మే 26, ప్రభాతవార్త** నూతనంగా ఏర్పడ్డ శ్రీసత్యసాయి జిల్లాలో పోలీస్ సిబ్బంది పరిమిత వనరులతోనే చక్కగా విధినిర్వహణ చేస్తున్నారని శ్రీసత్యసాయిజిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ప్రశంసించారు. శుక్రవారం స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఎఆర్ సాయుధబలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోంగార్డులు, పుట్టపర్తి అర్బన్, రూరల్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో నిర్వహించిన పరేడ్‌ను జిల్లా ఎస్‌పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, పరేడ్ అనేది క్రమశిక్షణకు నిదర్శనమని, విధినిర్వహణలో పరేడ్ ఆవశ్యకత ఎంతైనాఉందన్నారు. జిల్లా పోలీసులు అందరూ ఆరోగ్యం పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రౌండ్ ప్రాక్టీస్ ప్రతిరోజూ మరవకుండా చేస్తూ ఉండాలన్నారు. సిబ్బంది అంతా ఎంతో అద్భుతంగా పరేడ్ నిర్వహిస్తున్నారని, మహిళా సిబ్బందిని,



ఎస్‌పికి గౌరవవందనం చేస్తున్న పోలీసులు

మిగతా 2 లో

# భూ గుర్తింపు ప్రక్రియ త్వరగా పూర్తీ చేయండి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా , మే 26, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా వివిధ జాతీయ రహదారులు, రైల్వే, ఇతర ప్రాజెక్టులకోసం అటవీ భూములు తీసుకుంటున్న నేపథ్యంలో కంపెన్సేటరీ అఫర్జేషన్ కోసం భూములను గుర్తించే ప్రక్రియ త్వరగా పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఈ విషయమై సంబంధిత అధికారులతో కలెక్టర్ పి.అరున్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాల్డఉతూ, జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్టులు, విద్యుత్ లైన్‌ల కోసం అటవీ భమిని సేకరించాల్సి వస్తోందని, మిగతా 2 లో







02ATP27_02ATP27.qxd 26-05-2023 PM 10:51 Page 1



# జై టీడీపీ అంటే అక్రమ కేసులు పెడతారా..?

**- మా కార్యకర్తలు వస్తే జైళ్లు తట్టుకుంటాయా.. అంటూ పోలీసులపై టిడిపి యువ నేత మారుతి చౌదరి మండిపాటు**


టిడిపి కార్యకర్తను పరామర్శిస్తున్న టిడిపి యువ నేత మ ఆరుతి చౌదరి

**కళ్యాణదుర్గం, మే 26 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో జై టీడీపీ అంటే అక్రమ కేసులు పెడతారా..? అంటూ పోలీసులపై టిడిపి యువ నేత మారుతి చౌదరి మండి పడ్డారు. శుక్రవారం సబ్ జైలులో అక్రమ కేసులతో రిమాండ్ లో ఉన్న తెలుగు యువత నాయకులను పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువారం రాత్రి ఓ వివాహ శుభాకార్యానికి వెళ్లిన తెలుగు యువత నాయకులపై వైసీపీ మంత్రి భర్తతోపాటు గుండాలతో మా కార్యకర్తలపై దాడి చేసి కర్ణాటక మద్యం బాటిల్లు పెట్టించి అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మా కార్యకర్త జై టీడీపీ అంటారు.. అనే కార్యకర్తలపై కేసులు పెడితే జిల్లాలో సబ్ జైల్లు తట్టుకోలేవని అన్నారు. చంటి బిడ్డతో భార్య పోలీస్‌స్టేషన్‌లో వెతుక్కుంటూ అర్ధరాత్రి తిరిగి తిరిగి అలసి పోయిందన్నారు. ఉదయం వరకు భర్త ఎక్కడున్నాడో కూడా తెలియ కుండా దాచాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందన్నారు. కేవలం మంత్రి భర్త శ్రీచరణ్‌ను కాపాడేందుకు అక్రమ కేసులు బనాయించారన్నారు. మా కార్యకర్తకు జరిగిన అన్యాయంపై పోలీసులపై న్యాస్థానంలో పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆర్జి శివశంకర్, మాజీ జడ్పిటిసి మ ల్లికార్జున, సర్పంచు కవితా బొజ్జన్న, కుందుర్పి మండల కేంద్రానికి చెందిన తెలుగు యువత నాయకులు ఉన్నారు.

# ఈ వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు చేసిందేంటి మంత్రిగారూ..?

**- టిడిపి హయాంలో నిర్మించిన షాదీ మహల్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేసిన టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు**


సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్న ఉమామహేశ్వరనాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, మే 26 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని శెట్టూరు మండలంలో నిర్మించినర షాది మహల్, కమ్యునిటీ భవనాలు టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించాం. కానీ నేడు వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీ సోదరులకు వైసీపీ ప్రభుత్వం చేసిన మేలు ఏంటని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. మంత్రి ప్రాతినిద్యం వహిస్తున్న నియోజకవర్గంలో టీడీపీ హయాంలో నిర్మించిన భవనాలన్నీ కనిపిస్తున్న నాలుగు సంవత్సరాలుగా మంత్రిగా మీరు ఏమి అభివృద్ధి చేశారు. మంత్రి అంటూ విమర్శలు గుప్పించారు.

# రాయదుర్గం పట్టణ బిజెపి అధ్యక్షుడు అంబాజీరావు ఏకగ్రీవం

**- బిజెపి సిద్ధాంతాలు పాటిస్తాం - పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం**


రాయదుర్గం పట్టణ బిజెపి అధ్యక్షుడుగా అంబాజీరావు ఎన్నుకున్న దృశ్యం

**రాయదుర్గం, మే 26, ప్రభాతవార్త:** దేశం, రాష్ట్రం, రాయదుర్గం పట్టణం, భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని రాయదుర్గం పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నాకైన అంబాజీరావు వాగ్దానం చేశారు. రాయదుర్గం పట్టణ ంలో బిజెపి పట్ట ణ శాఖ కార్యవర్గ సమావే శం జిల్లా అధ్యక్షుడు నందిరెడ్డి శ్రీనివాసులు అధ్వర్యంలో నార్వహించిన సమావేశంలో ఎన్నికలు నార్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి అంజి బాబు, రాష్ట్ర వైద్య సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింకా వసుంధర, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా కార్యదర్శి శరణ్, పట్టణ మాజి అధ్యక్షులు ఎన్.సి. శ్రీనివా సులు, అసెంబ్లి కన్వీనర్ హిరోజీ రావు, బొమ్మనహాల్ మండల అధ్యక్షుడు అంజి బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ఆర్ఎస్ఎష్ నాగరాజు. ఓబీసీ మోర్చా శ్రీధర్, రవి, శివశంకర్, నాని, వేణుగోపాల్, రాయల్ బండి భీమసేన రవి, తాప్పయ్య, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ డి ఆర్ అధినేత జేపి గొప్ప మనసున్న నేత

**- జేపి కృషి వలనే ఏపీకి 10461 కోట్లు మంజూరు**

**- లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు బి.వి.ఆర్.బాబు**


బి.వెంకటరమణ బాబు

**రాయదుర్గం, మే 26, ప్రభాతవార్త:** నిజాయితీ, పరిణితీ, సామర్థ్యం ఎప్డిఆర్ అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణకే చెల్లునని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటరమణ బాబు పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన ప్రెస్మీట్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఏపీ రెవెన్యూ లోటును ఎంత? అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పలేని పరిస్థితుల్లో జేపి స్వతంత్ర నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి వివిద ప్రాంతాల వారిగా వివరాలు సేకరించి నివేధికను ఉత్తరాంధ్ర చర్చ వేదిక కన్వీనర్ మాజి మంత్రి కొనతాల రామక్రిష్ణ అధ్యక్షతన ఢీల్లీ ఏపీ భవనంలో కేంద్ర ప్రభుత్వానికి 2017 సెప్టెంబర్ 4న విడుదల చేశారు. పాలకులు, అధికారులు చేయలేని పనిని రాష్ట్ర ప్రజలపై తనకు ఉండే ప్రేమతో వివిధ రంగాల ప్రముఖులతో కలసి కృషి చేశారు. స్వతంత్ర కమీటీ ఏసీ రాష్ట్ర మాజి చీఫ్ సెక్రటరీ అజయ్ కళ్ళం, కాకి మాధవరావు, తెలంగాణ మాజి పోలీస్ డైరెక్టర్ సి.అంజనేయరెడ్డి. విశ్రాంత ఆర్థిక శాఖ కార్యదర్శి చెంగల్‌రెడ్డి, విశ్రాంత డిజిపి హెచ్ జెదొర, సిఈఎస్ఎస్ జాతీయ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ గాలబ్, హిమాచల్ ప్రదేశ్ మాజి చీఫ్ జస్టిస్ ఎం.ఎన్.రావ్, విశ్రాంత కేంద్ర హోంశాఖ కార్యదర్శి కె.పద్మనాభయ్య, మాజి న్యాయమూర్తి జస్టిస్ పర్వత రావు, సిఈఎన్ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ రాధాకృష్ణ, విశాలంధ్ర దినపత్రిక మాజి సంపాదకులు డాక్టర్ రాఘవాచారి, ఏపీ మాజి హెల్త్ కార్యదర్శి డాక్టర్ కె.సుజాత రావు, ప్రధామంత్రి మాజి కార్యదర్శి డాక్టర్ కె.ఆర్.వేణు గోపాల్‌లతో కలసి అద్భుతమైన నివేధికను ప్రజలు. ప్రభుత్వం ముందు ఉంచి పదివేల461 కోట్ల రూపాయలు రెవెన్యూ లోటు తీర్చాల్సి ఉందని నివేదిక సమర్పించిన ఘనత జయప్రకాష్ నారాయణకే దక్కుతుందని ఆయన చేసిన కృషి వల్లనే పదివేల 461 కోట్లు రూపాయలు రాష్ట్రనికి రావడం జరిగింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశ ప్రజల ప్రయోజనం కోసం నిరంతరం ఆయన పరితపిస్తారని బాబు పేర్కొన్నారు.

# డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి బదిలీ

**- నంద్యాల జిల్లా ఐటీడీఏ ట్రైబల్‌కు డిప్యూటీ డీయంహెచ్ఓగా నియామకం**

**ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త :** ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా (జనరల్) డెప్యుటేషన్‌పై పనిచేస్తున్న డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి బదిలీ అయ్యారు. ఆయన్ను నంద్యాల జిల్లా శ్రీశైలం గిరిజన ప్రాంతం ఐటీడీఏ డిప్యూటీ డీయంహెచ్ఓగా నియమిస్తూ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులు ఉత్తర్వులు వెలువరించారు. ఆయన బదిలీ అయిన నేపథ్యంలో ఉరవకొండ సీహెచ్‌సీ డిప్యూటీ సివిల్ సర్జన్‌గా అర్థోపెడిషియన్ డాక్టర్ ఎల్లోజీకు అదనపు బాధ్యతలు అప్పగించారు. డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి శనివారం ఇక్కడ నుండి రిలీవ్ అవుతున్నారని సమాచారం.

# మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు


మహానాడుకు వేళ్తున్న తెలుగు తమ్ముళ్లు

**రాయదుర్గం, మే 26, ప్రభాతవార్త:** రాయదుర్గం నుండి తెలుగు తమ్ముళ్ల రాజమహేంద్రవరానికి తరలి వేళ్లరు. రాష్ట్ర తులుగుదేశం పార్టీ తలపెట్టిన మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజుతో పాటు తెలుగు తమ్ముళ్లు బయలుదేరి వెళ్లారు. జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మైసూర్ మల్లి, దాసరి సత్తి, నాయకులు వెంకటేశులు, అంజి బాబు, మల్లేష్, ఆటో వెంకటేశులు, తమకమన్న తదితరులు వేళ్లారు.

# అక్రమంగా ఇసుక తరలింపు

**- పక్క ప్రనాళికతో ఎద్దుల బండి సహాయంతో ఇసుక డంప్ యార్డ్‌కు తరలింపు-ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక బకాసురులు**


ఇసుక తరలిస్తున్న దృశ్యం

**కంబదూరు, మే 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నంపల్లి వంక నుంచి ఇసుక అక్రమంగా కర్ణాటకకు తరలిపోతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొంత మంది ఇసుక బకాసురులు అక్రమ సంపాదనే దేయంగా ప్రకృతి సంపదను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు తెలుపుతున్నారు. చెన్నంపల్లి నుంచి పక్క ప్రణాళికతో కొంత మంది వ్యక్తులు ఎద్దుల బండి సహాయంతో గుట్టు చప్పుడు కాకుండా అచ్చంపల్లి, నాగలాపురం కర్ణాటక సరిహద్దులో ఏర్పాటు చేసిన ఇసుక డంప్ యార్డ్‌కు దొంగ చాటుగా ఇసుక తీసుకెళ్తున్నారని స్థానికులు చెదుతున్నారు. ఇసుక మాఫియా స్కెచ్ ప్రకారం ఇసుకను నిల్వ ఉంచిన ప్రదేశం నుంచి రాత్రి సమయంలో ట్రిప్పర్ ద్వారా అక్రమంగా అసుకను కర్ణాటకు తరలిస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆ గ్రామానికి చెందిన ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# వైఎస్ఆర్‌సిపిలో నివురు గప్పిన నిప్పులా అసమ్మతి

**- మాజీ ఎంపిపి లాలూసాబ్**


మాజీ ఎంపిపి లాలూసాబ్

**బొమ్మనహాళ్, మే 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో కాంగ్రెస్ మాజీ ఎంపిపి లాలూసాబ్ తన స్వగృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపిలో జడ్పిటిసి మెంబర్‌గా భార్య పోటి చేసి గతంలో ఓడిపోయారు. ప్రజలు వైఎస్ఆర్‌సిపికి పట్టం కట్టడంతో అందరూ కలిసి జడ్పిటిసిలు, ఎంపిటిసిలు అందరూ ఎమ్మెల్యేను గెలిపించుకున్నాము. అయితే నాటి నుంచి నేటి వరకు స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మేమంతా కాంగ్రెస్ వాసులమని మాపై అపోహలు మోపి కొంత మందికే మండలంలో నాయకుల బాధ్యత కల్పించి కనీసం ఎమ్మెల్యే మండలానికి వచ్చినప్పుడు మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులకు సమాచారం ఇవ్వకపోవడం, కొంత మందిని మాత్రమే కలుపుకుని పోవడం, ఇలా ఉంటే 30 శాతం మంది వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎమ్మెల్యేపై, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి గతంలో విజ్ఞప్తి చేశామన్నారు. ప్రజలు అవకాశం కల్పించినప్పుడు నియోజకవర్గ నాయకుడు ఎమ్మెల్యే కొంత మ ందికే ప్రాధాన్యత ఇవ్వడం కొంత మందిని పట్టించుకోకపోవడం అసమ్మతిని పెంచి పోషిస్తున్నారని ఈ విధంగా చేయడం వల్ల పార్టీకి భారీగా నష్టం వాటిల్లు తుందని అందుకు ఎమ్మెల్యేదే బాధ్యత అని వారు అన్నారు. ఇప్పటికైనా నాయకులను కలుపుకుని పోకపోతే రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పే అవకాశం ఉందని వారు సూచన ప్రాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నారాయణస్వామి, శాంతయ్య, శరణప్ప గౌడ్, ఖాసీం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల ద్వారానే ఇంటికే సంక్షేమ ఫలాలు

**-ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్**


వాలంటీర్లను సన్మానించిన ఎంఎల్‌సి, నాయకులు

**లేపాక్షి, మే 26 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇంటింటికి వాలంటీర్లు సంక్షేమ ఫలాలు అందించడంలో కీలకపాత్ర పోషి స్తున్నారని ఎంఎల్‌సి మహ మ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. శుక్రవారం నంది విగ్రహం వెనుక ఆర్‌జిహెచ్ ఫంక్షన్‌హాల్‌లో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. వాలంటీర్ల సేవలను గుర్తించి వరుసగా మూడవ సంవత్సరం వాలంటీర్లకు సేవా పురస్కారాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లతో పాటు సచివాలయాల వ్యవస్థను రద్దు చేయడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలతో వాలంటీర్లు మమేకం అవుతూ ప్రజలకు జగనన్న చేసిన మంచిని వివరించాలన్నారు. ప్రతి నెలా 1వతేదీ తెల్లవారకముందే అవ్వతాతలకు ముంగిట నిలిచి ఫించన్ అందచేస్తూ వారు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు చెప్పాల్సిందేనన్నారు. ఎంపిడిఓ నరసింహానాయుడు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 230 మంది వాల ంటీర్లు పనిచేస్తున్నారని, అందులో 5 మందికి సేవారత్న అవార్డులు రాగా, మిగిలిన 225 మందికి సేవామిత్ర అవార్డులు ఇచ్చామన్నారు. అనంతరం వాలంటీర్లకు సేవా పతకాలు అందచేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, వైస్‌ఎంపిపిలు అంజనరెడ్డి, నీలావతి, సర ్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, వైసిపి నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, బోర్డ ఆంజినరెడ్డి, ప్రభాకర్‌రావు, శంకరప్ప, తిప్పన్న, ఆనంద్, శ్రీరామిరెడ్డి, ప్రభాకర్, పలువురు కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ


ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన టిడిపి నాయకులు

**లేపాక్షి, మే 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షిలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణతో పాటు శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాజీ అహుడా చైర్మన్ అంబికా లక్ష్మినారాయణ, గ్రీన్‌పార్క్ నాగరాజు, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ కిష్టప్ప, జయప్పలు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధిగా పేరు గడించారని కొనియాడారు. దేశ చరిత్రలోనే రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. హిందూపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలమైన పార్టీగా ఆవిర్భవించిందన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి హిందూపురం నియోజకవర్గం ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్ కుమార్, మారుతిప్రసాద్, సిటి ఆంజనేయులు, సుబ్బన్న, మాలక్క, ఈడిగ చంద్ర, షెక్షావలి, డైరీ శ్రీరాములు, అరుణ, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విత్తన నాణ్యతను పరిశీలించిన ఏపి మైక్రో ఇరిగేషన్ పిడి


విత్తన వేరుశనగను పరిశీలిస్తున్న ఏపి మైక్రో ఇరిగేషన్ పిడి సుదర్శన్

**లేపాక్షి, మే 26 ప్రభాతవార్త :** మండలంలోని చోళసముద్రం, లేపాక్షి-2 ఆర్‌బికె కేంద్రాల్లో సబ్సిడీ వేరుశనగ కాయల నాణ్యతను శుక్రవారం ప్రత్యేక అధికారి ఏపి మైక్రో ఇరిగేషన్ పిడి సుదర్శన్ పరిశీలించారు. వేరుశనగ పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని ఆర్‌బికె సిబ్బందికి సూచించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ద్వారా రైతులకు సబ్సిడీపై డ్రిప్పు, స్పింక్లర్లు అందచేస్తున్నామని, అర్హులైన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీలత, రైతు భరోసా కేంద్రం సిబ్బంది ముత్యాలప్ప, రఘు, పాల్గొన్నారు.

# రూర్బన్ స్కాంలో బయటపడేందుకు అధికారులు నాన యాగీ


రోడ్డు వేయని చోట ఫోటో దిగుతున్న అధికారులు

**కంబదూరు, మే 26, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలను, పట్టణ ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ పథకంలో భాగంగా 2016-17 సంవత్సరంలో వంద కోట్ల నిధులను కేటాయిస్తూ అనంతపురం జిల్లాలోని కంబదూరు మండలాన్ని ఎంపిక చేసింది. 2016 నుండి 2023 వరకు కంబదూరు మండలంలోని 42 గ్రామాల్లో 1335 పనులు చేపట్టారు. అయితే రూర్బన్ మిషన్ కింద చేపట్టిన పనుల్లో కోట్ల రూపాయల నిధులను అధికారులు దుర్వినియోగం చేశారని అప్పట్లో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వినిపించాయి. రూర్బన్ మిషన్ కింద చేపట్టిన రోడ్లు, డ్రైనేజీ, భవన నిర్మాణ పనులు, త్రాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనుల్లో ఉన్నత అధికారులు, ఎంపీడీఓ మొదలుకోని క్రింది స్థాయి అధికారుల వరకు అవినీతికి పాల్పడ్డారని కొందరు ప్రజలు ఉన్నత అధికారులకు పిర్యాదు చేమడంతో రూర్బన్ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. సామాజిక తనిఖీలో కొన్ని పనులకు సరైన రికార్డులను అందజేయక పోవడంతో అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించారు. అప్పటి నుంచి అధికారులు చేసిన తప్పులను కప్పిపెట్టెందుకు మండల పరిషత్ అధికారులు నాన తంటాలు పడుతున్నారు. శుక్రవారం కంబదూరులో పర్యటించిన జిల్లా పంచాయితీ రాజ్ సూరకిండెట్ ఇంజనీర్ భాగ్యరాజు అప్పటిలో విధులు నిర్వహించిన జేఈలు మధుసూదన్ తదితర అధికారులు రోడ్లు వేయని చోట అధికారులు ఫోటోలకు ఫోజు లిచ్చారు. సామాజిక తనిఖీలో అవినీతి జరిగిన పనులకు ఉన్నద అధికారులు నిధులను ర్వీరికి అదేశాలు జారీచేయగా అవినీతి జరిగిన పనులను కప్పేసెందుకు అధికారులు చేయని ప్రయత్నం అంటూ లేదు.


రూర్బన్ పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్ ఫోటో)

# భక్త కనకదాసు విగ్రహం చేయి ధ్వంసం..!

**- ఐదేళ్ల క్రితం రోడ్డు విస్తరణలో పనుల్లో భాగంగా విగ్రహం తొలగింపు- నాటి నుండి పంచాయతీ కార్యాలయం ఆవరణంలోనే మగ్గుతున్న విగ్రహం**


పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఉంచి శ్రీ భక్త కనకదాసు విగ్రహం చేయి విరిగిపోయిన దృశ్యం

**ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త :** ఆధునిక కవి, తత్వవేత్త, సంగీతకారుడు, కురుబల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు విగ్రహం చేయి ధ్వంసమైంది. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో నిలిపి ఉంచిన విగ్రహం ఎడమచేయి విరిగిపోయి కిందపడి ఉండటాన్ని శుక్రవారం గుర్తించారు. పట్టణంలో గుంతకల్లు రోడ్డు కూడలివద్ద ఏర్పాటు చేసిన కనకదాసు విగ్రహంతో పాటు దివంగత వై.ఎస్.రాజశేఖరరెడ్డి, మౌళానా అబుల్ కలామ్ ఆజాద్, జ్యోతి రావు పూలే విగ్రహాలతోపాటు బైపాస్ రోడ్డులోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఐదేళ్ల క్రితం ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తొలగించి వాటిని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఉంచారు. అయితే ఆరువాత దాదాపు మూడేళ్లక్రితం దివంగతసీయం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని మాత్రం వైసీపీ నాయకులు ప్రధాన కూడళిలో ఏర్పాటుచేయగా మిగిలిన విగ్రహాల గూర్చి పట్టించుకునేవారే కరువయ్యారు. ఇటీవల ఎంఆర్‌పీఎస్ నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు ఉపక్రమించగా కనకదాసు విగ్రహం ఏర్పాటుకు కురుబ సంఘం చేసిన ప్రయత్నాలు మాత్రం కార్యరూపం దాల్చలేదు. ఈక్రమంలోనే విగ్రహం చేయి విరగడంపై కురుబలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అందరూ ఒకతాటిపైకివచ్చి కృతనిశ్చయంతో కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొనివుంటే ఇప్పుడు ఈ పరిస్థితి ఏర్పడేవి కావని అంటున్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు వాలంటీర్లు..!

**- ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**- వజ్రకరూరులో అట్టహాసంగా వాలంటీర్లకు వందనం కార్యక్రమం**


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మే 26 ప్రభాతవార్త :** వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక భూమిక పోషిస్తున్నారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రంలోగల మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో విశిష్ట సేవలందించిన వాలంటీర్లు పలువురికి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. అంతకుముందు ముఖ్య అతిధులు వాలంటీర్లతో కలిసి రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సీయం జగన్ మానసపుత్రికలైన గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్‌వ్యవస్థ నేడు దేశానికేఆదర్శంగా నిలుస్తోందన్నారు. వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి అందిస్తున్న సేవలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాబోవు రోజుల్లో వాలంటీర్లు మరింత మెరుగ్గా పనిచేసి ప్రభుత్వం, ముఖ్యమంత్రికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీలు వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచ్ మోనలిసా, మార్కెట్ యార్డు ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, వైస్ ఛైర్మెన్ చిదంబరి, ఎంపీడీఓ శ్రీనివాసులు, సీఐ బి.శేఖర్ ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలివెళ్లిన టీడీపీ శ్రేణులు

**- ప్రైవేటు బస్సులు, ఇతరత్రా వాహనాల్లో పయణం**


బస్సులో మహానాడుకు బయలుదేరిన టీడీపీ నాయకుల దృశ్యం

**ఉరవకొండ, మే 26 ప్రభాత వార్త :** రాజమండ్రిలో ఈనెల 27, 28వ తేదీల్లో రెండు రోజులపాటు జరుగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఉరవకొండ ప్రాంతం నుండి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. శుక్రవారం ఉదయం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంవద్ద నుండి ప్రైవేటు బస్సు, ఇతరత్రావాహనాల్లో పార్టీనాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పయ్యావులకేశవ్ నాయకత్వం వర్ధిల్లాలి, జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ బయలుదేరివెళ్లారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుగుతుండటంతో ఈ సారి మహానాడు ప్రాధాన్యతను సంతరించుకొంది. మహానాడులో భాగంగా 27న ప్రతినిధుల సభ, 28న బహిరంగ సభ జరుగనున్న విషయం తెలిసిందే. నర్రా కేశన్న, చాబాల అల్లాబకాష్, యేళ్ల తిమ్మప్ప, ముష్టూరు బాషా, ఖలంధర్, శంకర సుదర్శన్, రహంతుల్లా, రఫీక్, ఈడిగ వేణుగౌడ్, పామిడి నూర్, బెలగల్ షమ్ము, జండా సలామ్ తదితరులు ఉరవకొండ నుండి తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

# భూ గుర్తింపు ప్రక్రియ త్వరగా పూర్తీ చేయండి

**మొదటిపేజీ తరువాయి....** అటవీ భూములు తీసుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టు భూములను అటవీ అభివృద్ధి కోసం ఇవ్వాల్సి ఉంటుందని ఈ విషయమై జిల్లాలో భూములు గుర్తించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల కోసం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, జెన్కో సంబంధించిన ప్రాజెక్టులకు భూమిని కేటాయించాలని, త్వరితగతిన భూసేకరణ చేప్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రవీంద్రారెడ్డి, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్, ఎన్‌హెచ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తహశీల్దార్లు పాల్గొన్నారు.

# పరిమిత వనరులతోనే చక్కగా పోలీస్ సిబ్బంది విధినిర్వహణ

**మొదటిపేజీ తరువాయి....** బ్యాండ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోలీస్ సిబ్బందికి ఉన్న అన్ని సదుపాయాలు, సౌకర్యాలన్నింటిని త్వరలోనే ఇక్కడ అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. సిబ్బందికి విధుల్లో, లేదా ఇతర విషయాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ పరేడ్ నందు ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎఆర్ డిఎస్‌పి జడ్ విజయ్‌కుమార్, ఆర్‌ఐలు టైటాస్, శ్రీశైలం రెడ్డి, నారాయణ, ఆర్ఎస్ఐలు, ఇతర ఎఆర్ సిబ్బంది, పోలీస్ బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు.


పోలీసులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న ఎస్‌పి, ఎఎస్‌పిలు

### పారదర్శకంగా పోలీస్ బదిలీలు

శ్రీసత్యసాయి జిల్లాలో వివిధ స్టేషన్‌లలో గత ఐదు సంవత్సరాల నుండి పని చేస్తున్న 122 మంది పోలీస్ కానిస్టేబుళ్ళకు పారదర్శకంగా బదిలీలు చేపట్టినట్లు శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి స్పష్టం చేశారు. పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా బదిలీలు నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ నందు ఎస్‌పి నేరుగా సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత సమస్యలు, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల ఆరోగ్య కారాణాలు, స్పవుజ్ కోటా ప్రాధాన్యత కల్పించి వివిధ పోలీస్ స్టేషన్‌ల్లో ఏర్పడిన ఖాళీలను బదిలీలతో భర్తీ చేశారు. బదిలీల్లో ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించడం జరిగిందన్నారు. ఉన్నఖాళీలలో సిబ్బంది కోరుకున్నచోటుకు బదిలీ చేయడంతో సిబ్బంది తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రాసద్, ఎస్‌బి సిఐ రవీందర్ రెడ్డి, సిసి రాఘవేంద్ర, ఎ1సూర్యతేజ, ఐటికోర్ సిబ్బంది, ఎఆర్ అడ్మిన్ ఆర్ఐ టైటాస్, డిఓ క్లర్క్ మస్తాన్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఇతర పలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్‌పి నుండి బదిలీ పత్రం స్వీకరిస్తున్న మహిళా పోలీస్

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి
## - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

కదిరి, మే 26 ప్రభాతవార్త
ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న జగనన్న హౌసింగ్ లే ఔట్లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకం కింద జగనన్న హౌసింగ్ లే ఔట్ల నిర్మాణంలో ఉన్న ఆర్ఎల్, ఆర్సి స్థాయిలోని ఇళ్ల నిర్మాణాలను లక్ష్యం మేరకు జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. లబ్దిదారులకు అవగాహన కల్పించి నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న జగన్న హౌసింగ్ లే ఔట్లలో 977 ఇళ్ల మంజూరు కాగా మొత్తం ఇళ్లకు మ్యాపింగ్ పూర్తి కావడం జరిగిందని, అందులో 961 ఇళ్లకు జియో ట్యాగింగ్ పూర్తి అయిందని మిగిలిన ఇళ్లకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. లే ఔట్లలో తాగునీరు, విద్యుత్ సరఫరా లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు లబ్ది దారులకు అవగాహన కల్పిస్తూ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చంద్రమౌళిరెడ్డి, ఆర్‌డిఓ రాఘవేంద్ర, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులకు ఏ.సీ హెల్మెట్లు పంపిణీ



ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు ఏ.సీ. హెల్మెట్లు ధరింపజేస్తున్న డిఐజి



: ఏ.సీ. హెల్మెట్ల గురించి వివరిస్తున్న డిఐజి

అనంతపురం, మే 26, ప్రభాతవార్త, ప్రతినిధి
అనంతపురం ట్రాఫిక్ పోలీసులకు ఏ.సీ హెల్మెట్లను అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్. అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ విధుల్లో ఆటంకం లేకుండా అనువుగా ఉంటే వాటి పని తీరును బట్టి మరిన్ని ఏ.సీ హెల్మెట్ల పంపిణీకి సిద్ధంగా ఉన్నామని స్పష్టీకరించారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు రేంజ్ పరిధిలోని నాలుగు జిల్లాలకు ఏ.సీ హెల్మెట్లు పంపిణీ చేయాలని సంకల్పించామని డిఐజి వెల్లడించారు. ఒక్కో జిల్లాకు 25 తగ్గకుండా అందజేయాలని నిర్ణయించినట్టు చ . ఈ వేసవి మండుటెండలో ట్రాఫిక్ విధులు నిర్వర్తి స్తున్న పోలీసులకు ఉపశమనం కలిగించేందుకు విలువైన ఏ.సీ హెల్మెట్లను వాడాలని భావించినట్టు తెలిపారు. హైదరాబాద్ నుంచి ఏ.సీ. హెల్మెట్లు తెప్పించి జిల్లా కేంద్రం క్లాక్ టవర్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందికి ధరింపజేశారు. అవి ప్రయోజకరంగా ఉన్నాయా అని డిఐజి, ఎస్పీలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్. విజయభాస్కర్‌రెడ్డి, ఎ.హనుమంతు, అనంతపురం డీఎస్పీ జి.ప్రసా ద్‌రెడ్డి, శ్రీనివాసులు, ట్రాఫిక్ సిఐ వెంకటేశ్ నాయక్, టు టౌన్ సిఐ శివరాముడు, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు
## - హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తున్న వైకాపా ప్రభుత్వం - వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి



మాట్లాడుతున్న ఎ మ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, మే 26 ప్రభాతవార్త
రాష్ట్రంలో కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు అమలు పరుసు _న్నామని ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాండ్లపెంట మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాలెంటీర్లు చేస్తున్న సేవలు ఎనలేనివి అన్నారు. వారి సేవలను ప్రభుత్వం గుర్తిం చి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతిని ధులు, అధికారులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొ న్నారు.

# ప్రభాకర్ చౌదరి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి టి.స్వప్న



ప్రభాకర్ చౌదరి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి టి.స్వప్న

అనంతపురం అర్బన్, మే 26 ప్రభాతవార్త
అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి 63వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న మొక్కలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేదల పాలిట పెన్నిది బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం అనంత అభివృద్ధి కాంక్షించే మా అభిమాన నాయకుడు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు జీవించాలని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అనంతపురం నగరం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన జన్మదినం సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు ఉసిరి, జామ, మామిడి, నేరేడు తదితర మొక్కలను అందజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనికీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్



ఆసుపత్రిని పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

ఆత్మకూరు, మే 26 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అసుపత్రిని అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కు మార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన ఆసుపత్రిలోని ఓ,పి విభాగం, మెడికల్ ల్యాబ్, ఫార్మసీ, డెలవరీ రూమ్‌ను పరిశీలించారు. క్షేత్రస్థాయి లో అసంక్రమిత వాధ్యులు సర్వే గురించి, ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన ప్రజలకు సక్రమంగా వైద్యం అందించే విధంగా వైద్యులు తోడ్పాడాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# పేదలకు వరం వైఎస్ఆర్ పెళ్లి కానుక
## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



పెళ్లికానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మే 26 ప్రభాతవార్త
నిరుపేదలకు వరంగా వైఎస్ఆర్ పెళ్లికానుక, వైఎస్ఆర్ షాదితోఫా నిలుస్తోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలని 50వ డివిజన్‌కు చెందిన వారికి వైఎస్ఆర్ పెళ్లికానుక, వైఎస్ఆర్ షాదీతోఫా ద్వారా రూ.లక్ష పెళ్లికానుక మంజూరైంది. ఈ సందర్భ ంగా లిఖిత, షబానాలకు ఎమ్మెల్యే చేతులు మీదుగా రూ.లక్ష చెక్కులను నగదును అందించారు. తమ పిల్లల పెళ్లిల్లు తల్లిదండ్రులకు భారం కాకూడ దన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని అనంతపురం నగరంలో తొలిసారిగా వీటిని అందుకున్న లబ్దిదారులను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గురుశేఖర్‌బాబు, సచివాలయ సిబ్బంది సుష్మా, కిషోర్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌యార్డు చైర్మన్‌గా మన్సూర్‌ఖాన్..!



మన్సూర్‌ఖాన్

హిందూపురం, మే 26 ప్రభాతవార్త
శ్రీసత్యసాయి జిల్లాలోనే కాకుండా ఆ ంధ్రప్రదేశ్ లోని ప్రతిష్టాత్మకమైన హిందూపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ పదవికి వైఎస్ఆర్ కా ంగ్రెస్ పార్టీ నాయకులు టిప్పుఖాన్ మన్సూ ర్‌ఖాన్ పేరు ఖరారైనట్లు సమాచారం. మున్సిపాలిటీలోని నింకంపల్లిలో నివసిస్తున్న మన్సూ ర్ కుటుంబీకులు గతంలో ముక్కిడిపేటలో వుండేవారు. టిప్పుఖాన్, షాహెద దంపతులకు జన్మించిన మన్సూ ర్ దశాబ్దాలుగా హిందూపురం రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటు న్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో రైతులకు చెందిన పలు సమస్యలపై గతంలో తాను పోరాటం చేసినట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో గతంలో క్రియాశీలకంగా పనిచేసి ఏపిలో మారిన రాజకీయాల పరిణామాల క్రమంలో వైసిపిలో చేరారు. ప్రస్తుతం ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ వర్గీయునిగా వున్నారు. ముస్లిం సామాజిక వర్గానికి వ్యవసాయమార్కెట్ కమిటీలో రాజకీయ ప్రాధా న్యత ఇచ్చే క్రమంలో ఆయనను యార్డుచైర మ్‌న్ పదవికి ఎంపిక చేయాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ద్వారా సిఫారస్ లేఖను సంబంధిత మంత్రికి పంపినట్లు తెలిసింది. అదేవిధంగా జనరల్ క్యాటగిరి కింద రెడ్డి సామాజిక వర్గానికి చోటు కల్పిస్తూ వైస్‌చైర్మన్‌గా మున్సిపల్ మాజీకౌన్సిలర్ నాగభూషణంరెడ్డి పేరును ప్రతిపాది ంచారు. కొన్ని రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికారికంగా నూతన కమిటీ నియామకం ఉత్తర్వులు వెలువడనున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

# జగనన్న ప్రభుత్వంలో పారదర్శక పాలన
## - మంత్రి ఉషాశ్రీ చరణ్



గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

కంబదూరు, మే 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని పి.వెంకటం పల్లి లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి ఉషాశ్రీ చరణ్ చేప ట్టారు. ఈ సందర్భంగా ఆమే ప్రతి గడప గడపకు తిరిగి వారి సమస్యలు వింటూ వాటిని తక్షణమే పరిష్కరిస్తూ ము ందుకు సాగారు. సీఎం జగన్మో హన్‌రెడ్డి ప్రవేశ పేట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటికి వేళ్లి వివరి స్తూ పథకాల అమలుపై మంత్రి ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. అనం తరం అమే మాట్లాడుతూ జగనన్న హయాంలో పారదర్శక పాలన సాగుతు ందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో హోటల్స్ డాబాలు బంద్ చేయాలి
## - డిఎస్‌పి వెకంట శివారెడ్డి



మాట్లాడుతున్న డిఎస్‌పి, ఎస్ఐ

రాప్తాడు, మే 26 ప్రభాతవార్త
హోటల్, రెస్టారెంట్, డాబా నిర్వహకులు నిర్ణీత సమయాలలో బంద్ చేయానలి డిఎస్‌పి వెంకటశివారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక స్టేషన్‌లో శుక్రవారం ఎస్సై ఆంజినేయులు ఆధ్వర్యంలో రూరల్ డిఎస్పీ వెంకట శివారెడ్డి మండలంలో ఉన్న రెస్టారెంట్‌లు, డాబాలు, హోటల్స్ వారితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. మద్యం అనుమతించరాధని, రాత్రి నిర్ణీత సమయానికి హోటల్స్ బంద్ చేయాలని, రాత్రి పూట అనుమానస్పద వ్యక్తుల కథలికలను ఉంటే పోలీస్‌లకు తెలియజేయాలని అన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిం చినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో హోటల్ డాబా రెస్టారెంట్ నిర్వహకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న సిఐ

అనంతపురం, మే 26, ప్రభాతవార్త, ప్రతినిధి
అనంతపు రంలోని త్రీటౌన్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లకు శుక్రవారం సిఐ కత్తి శ్రీనివాసులు ట్రాఫిక్ నియ మ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్టాండు వద్ద సిఐ తన సిబ్బందితో ట్రాఫిక్ ముఖ్యమైన రహదా రులపై ఉంటున్న ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. వాహన రాకపోకలను గమనించారు. ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# విద్యతోనే అత్యున్నత స్థాయికి చేరే అవకాశం - ఎమ్మెల్యే, ఎంపి



విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే, ఎంపి

అనంతపురం సిటీ, మే 26 ప్రభాతవార్త
విద్యతోనే ఎవరికైనా అత్యున్నతస్థాయికి చేరే అవకాశం ఉంటుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యలు సూచించారు. బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన బెస్త కుల విద్యార్థులకు ప్రోత్సా హక నగదు బహుమ తులతో పాటు, జ్ఞాపికలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చదువు చాలా ముఖ్యమైందని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారని, ఉన్నత విద్యను కూడా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని దీనిని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. అత్యంత వెనుకబ డిన కులాలలో బెస్త కులం ఒకటని అలాంటి కులంలో జన్మించిన విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చడం గర్వించదగ్గ విషయమన్నారు. తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి చదువులో రాణించాలని సూచించారు. బెస్త సంఘం అధ్యక్షులు కెవి.రమణ మాట్లాడుతూ.. లాభనష్టాలతో సంబంధం లేకుండా బెస్త కళ్యాణ మండపంలో రూ.16వేలకే బెస్త కులస్తులకు పెళ్లిళ్లు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. గంగపుత్ర కమ్యునిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అందించిన సహాకారం మరువలేనిదన్నారు. అదే విధంగా అదనపు గదుల నిర్మాణానికి రూ.1 0లక్షలు అందించిన ఎంపికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా 35 మంది విద్యార్థులకు జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం, చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు నాగేంద్ర, అశ్వర్థనారాయణ, రాజేశ్వరి, కుప్పమాంబ, నాగార్జున, కృష్ణమూర్తి, వెంకటేష్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగం బ్యాంకులను ఆర్‌బిఐ గుర్తించాలి
## - సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి

అనంతపురం, మే 26 ప్రభాతవార్త బ్యూరో
అట్టడుగు మధ్య తరగతి కుటుంబాలకు అన్ని విధాలా ఆర్థిక చేయూతనందిస్తున్న సహకార రంగం బ్యాంకులను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తించాలని ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని సాయి తనుశ్రీ ఫంక్షన్ హాల్‌లో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు సభ్యుల మహా సభ నిర్వహించారు. కోఆపరేటివ్ బ్యాంకు అనంతపురం బ్రాంచి ఇన్‌చార్జ్ డైరెక్టర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సత్యనారాయణ మూర్తి, జోనల్ మేనేజర్లు సత్యనారాయణ, ప్రసాద్‌రావు, ఇన్‌చార్జ్ బ్రాంచ్ మేనేజరు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు 2022–23 ఆర్థిక సంవత్స రం వ్యాపార కార్యకలాపాలు, డిపాజిట్లు, రుణాల మంజూరు, బ్యాంకు సభ్యులకు అందిస్తున్న వివిధ పథ కాలు, భవిష్యత్‌లో బ్రాంచి అభివృద్ధికి చేపట్టాల్సి న చర్యలు, రిటైర్‌మెంట్ సభ్యుల ఎన్నిక, జూన్ నెల 26న విశాఖపట్నంలో జరగబోవు 108వ మహా సభ ప్రతినిదుల హాజరు తదితర అంశాలపై వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. సహకార రంగంలో ది విశా ఖప ట్నం కోఆపరేటివ్ బ్యా ంకు అత్యుత్తమ స్థానంలో నిలిచిందన్నారు. రిజర్వ్ బ్యా ంక్ పెట్టిన నిబంధనలను ప్రతి ఒక్కటీ పాటిస్తోం దన్నారు. కోఆపరేటివ్ బ్యాంకుకు యాజమాన్యం ఉండదని సభ్యులే యజమానులన్నారు. సహకార బ్యాంకుల్లో రుణాలు పొందే వారు షేర్ హోల్డర్లని ఉద్ఘాటిం చారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎన్ని ఆంక్షలు విధించినా సహకార రంగం బ్యాంకుల విజయ వంతంగా కొనసాగుతాయని సహకార బ్యాంకుల్లో సభ్యులే యజమా నులని చెప్పుకొచ్చారు. ది విశాఖ పట్నం కోఆపరేటివ్ బ్యాంకు పురోగాభి వృద్ధికి కృషి చేసిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ వేణుగోపాల్, అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్‌రమణ, డైరెక్టర్లు బంగారు బాషా, చిత్రచేడు రామాంజినేయులు, సిపిఐ నాయకులు నరేష్, సుందర్‌రాజు, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో 34 మందికి ఉచిత ప్రవేశాలు
## - విద్యాహక్కు చట్టం ప్రకారం సీట్లు కేటాయించినట్లు విద్యాశాఖ వెల్లడి

అనంతపురం న్యూటౌన్, మే 26 ప్రభాతవార్త
అనంతపురం ఉచిత నిర్బంద విద్య హక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)సి కింద 2023–24 విద్య సంవత్సరానికి గాను రెండవ ఫేజ్‌లో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో 348 మంది విద్యార్థులకు ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలు కల్పించినటు _ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సా యిరాం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జాబితా కమిషనర్, పాఠశాల విద్యావారు విడుదల చేశారు. విద్యార్థులకు కేటాయించిన పాఠశాలల వివరాలు మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు పంపినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 24 నుంచి 28వ తేదిలోపు ఆయా పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. 26 సాయంత్రం వరకు 70 శాతం మాత్రమే అడ్మిషన్లు జరిగినవి. అందరూ విద్యార్థులను వారికి కేటాయించిన పాఠశాలల్లో అడ్మిషన్ చేసుకునేలా అందరూ తనిఖీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, 28వ తేదిలోపు అందరి అడ్మిషన్స్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేశారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిరూరల్, మే 26 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే తాడిపత్రి మండలంలో చేపట్టిన మూడవ విడత ప్రజా సంక్షేమయాత్ర శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండలంలోని పెద్దపొలమడ గ్రామం నుండి ప్రారంభమై చిన్నపొలమడ మీదుగా తాడిపత్రి పట్టణంలోకి ప్రవేశించి పట్టణంలోని పాత వైసిపి కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను అర్హులైన వారు తప్పకుండా సద్వినియోగం చేసుకోవా లన్నారు. పాదయాత్రలో ఎమ్మెల్యే అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వృద్ధులకు ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వైసిపి అధికారం లోకి వచ్చిన తరువాత ఎన్నడూలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తు న్నాయన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్మో హన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం ఎంపి తలారి రంగయ్య, వైసిపి నాయకులు ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, ఇతర వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత ఐక్యవేదిక కమిటీ ఆత్మీయ సమావేశం
## - చేనేత కార్మికుల సమస్యలను పరిష్కారం చేద్దాం... - రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సుంకరెడ్డి బాబు



జక్కా లక్ష్మీనారాయణకు ప్రశంస పత్రం అందజేస్తున్న రాష్ట్ర నాయకులు



మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సుంకరరెడ్డిబాబు

నల్లచెరువు, మే 26, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవస్థానం నందు చేనేత కార్మికులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సూచన మేరకు నల్లచెరువు మండలంలోని చేనేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సుంకరచెన్న రెడ్డి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర బిసి నాయకులు అంపావతి గోవిందు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రాయలసీమ ఇన్‌చార్జ్ గంగరాజు, రాష్ట్ర మహిళా అధ్యక్షురా లు సీతాదేవి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు చౌదయ్య, ఉపాధ్యక్షులు జక్కా లక్ష్మినారాయణ, మహిళా అధ్యక్షురాలు సుధారాణిలు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ చేనేతల సమస్యలు పరిష్కారానికి రాజీలేని పోరాటం చేసి కృషి చేస్తామని, అదేవిధంగా జిల్లాలో కానీ మండల స్థాయిలో కానీ ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎంపికైన సభ్యులు అందరికీ పేరు పేరునా అభినందనలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండల స్థాయిలో దాదాపు 150 మగ్గాలు ఉన్నాయని మేము నేసేచీరలు బయట ప్రాంతాలైన మదనపల్లి, ధర్మవరంకు తీసుకెళ్ళాలని, కష్టానికి తగిన ఫలితం రాలేదని వారు డబ్బులు ఎప్పుడిస్తే అపు ్పడు చెయ్యి పట్టే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేధన వ్యక్తం చేశారు. నల్లచెరువు మండల పరిధిలోనే ప్రభుత ్వం నుండి చేనేతలకు ఒక క్లస్టర్ ఏర్పాటుచేసి ప్రభుత్వమే రేషన్ జెర్రీ వార్తలు అందజేస్తే ప్రభుత్వానికి చీరలు నేసి అందజేస్తామన్నారు. జిఎస్‌టి ఎత్తివేయాలని, గిట్టుబాటు ధర కల్పించాల న్నారు. మండల చేనేతలకు ఉపాధి కల్పించాలని కోరారు. అదేవిధంగా అన్నిప్రాంతాలలో ఉన్న పవర్ లూమ్ మగ్గాలు ఆపుదల చేసి చేతి మగ్గాలకి ప్రాధన్యత కల్పించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మీ సమస్యలు తప్పకుండా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయ కులకు, మండల చేనేతలు మర్యాద పూర్వకంగా దుశ్శాలువతో పూలహారాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండి ప్రతాప్, రఘు, మండల అధ్యక్షులు చిప్పలమడుగు, అంజినేయులు ఉపాధ్యక్షులు ముత్తుకురు హైదర్‌వలి, ప్రదాన కార్యదర్శి కొప్పు వెంకటరమణ, కోశాధికారి సుబ్బిరెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షులుగా కుళ్ళాయప్ప, జనరల్ సెక్రటరీ రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు అల్లుగుండు చంద్ర, ప్రచార కమిటీ కార్యదర్శి మీసాల వేణుగోపాల్, నరేష్, శ్రీనివాసులు, మల్లికార్జున, రమేష్, బాబ్‌జాన్, శేఖర, కుమార్, చలపతి, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న వైకాపా సర్కార్ - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి



జగనన్న కాలనీలో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి

కదిరి, మే 26 ప్రభాతవార్త
పేదల సొంటింటి కలను వైకాపా సర్కార్ సహకారం చేస్తోందని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి తెలిపారు. శుక్రవారం గాండ్లపెంట మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా గాండ్లపెంట మండల కేంద్రంలో జగనన్న లే ఔట్ లో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. అర్హులైన లబ్దిదారులకు ఇంటి పట్టాతోపాటు ఇళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి 1.80 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులైన లబ్దిదారులు ఉంటే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.